www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 9 అక్టోబర్ 2024 5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

లైసెన్స్ లేని బాణసంచా సీజ్

ప్రజాశక్తి - అంబాజీపేట

మాట్లాడుతున్న సిఐ భీమరాజు

దీపావళి సందర్భంగా తాత్కాలిక లైసెన్స్ లేకుండా బాణసంచాను నిల్వ చేస్తే పటిష్టమైన సమాచారంతో అటువంటి వాటిని గుర్తించి సీజ్ చేస్తామని పి.గన్నవరం సీఐ ఆర్.భీమరాజు అన్నారు. దీపావళి సందర్భంగా అంబాజీపేట పిఎస్‌లోతాత్కాలిక లైసెన్స్ ద్వారా బాణసంచా విక్రయించే వ్యాపారులను సమావేశ పరచి మంగళవారం పలు సూచనలు చేశారు. ముందస్తు లైసెన్స్ లేకుండా శివకాశి, ఇతర ప్రాంతాల నుంచి బాణసంచా దిగుమతి చేసుకుని నిల్వ చేయడం నేరమన్నారు. తాత్కాలిక లైసెన్స్ పొందే వరకు వ్యాపారస్తులు ఎటువంటి బాణసంచా సామగ్రి దిగుమతి చేసుకోరాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ కె.చిరంజీవి పాల్గొన్నారు.

పనుల్లేక కార్మికుల విలవిల

- ఏడు నెలలుగా పనుల కోసం ఎదురు చూస్తున్న భవన నిర్మాణ కార్మికులు
- రోడ్లపై పడిగాపులు
- ఇసుక లేక నిలిచిన నిర్మాణాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఏడు నెలలుగా ఏ విధమైన పనులు లేక భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీలు విలవిలలాడుతున్నారు. దీనికి కారణం ఇసుక లభ్యత లేకపోవడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ముఖ్యంగా పట్టణాల్లో, మున్సిపాలిటీల్లో తాపీ మేస్త్రీలు, కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారు. ద్రాక్షారామ లో సుమారు 500 మంది వరకు తాపీమేస్త్రీలు, 1500 వరకు భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. రామచంద్రపురం పట్టణంలోనూ 1000 వరకు తాపీ మేస్త్రీలు ఉండగా 3000 వరకు భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. గత ఏడు నెలలుగా అంటే ఎన్నిక ల ముందు నుండి ఇసుక లభ్యత లేదు. దీనికి తోడు జూన్ నుంచి గోదావరికి వరదలు రావడంతో ఇసుక దొరకడం మరింత కష్టతరమైంది. దీంతోపాటు ఇసుక విధానాన్ని మారుస్తామని ప్రభుత్వం ప్రకటించి నాలుగు నెలలుగా అది అమలకు నోచుకోలేదు. దీంతో భవన నిర్మాణ కార్మికులు మేస్త్రీలు ఉపాధి కోసం రోడ్లపై పడిగాపులు పడుతున్నారు. నిత్యం ఇసుక లభ్యత ఉంటే మేస్త్రీలకు భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరికేవి. మేస్త్రీకి రోజు కూలి రూ.900 లు లభించగా కూలీకి రూ.800 చొప్పున కూలి లభించేది దీంతో జీవన ప్రయాణం కొనసాగేది. ఏడు నెలలుగా పనులు దొరకకపోవడంతో వీరంతా ఇసుక కోసం ఎదురుచూస్తున్నారు. ఉదయం మెయిన్ రోడ్లపైకి వచ్చి పనుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు కార్మికులు ప్రజాశక్తికి వివరించారు.

కార్యరూపం దాల్చని ఉచిత ఇసుక హామీ

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇసుక పాలసీను పాత విధానాలను రద్దుచేసి ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. దీంతో లారీ ఇసుక ఆరు యూనిట్లు రూ.36వేల ధర పలుకుతోంది. దీంతో భవన నిర్మాణాలు చేపట్టే యజమానులు పనులను వాయిదా వేస్తున్నారు. లారీ రూ.15 వేలు లభించే ఇసుక రూ.36000 పెట్టి కొనాలంటే అధిక ఆర్థిక భారంతో కాంట్రాక్టర్లు సైతం పనులను వాయిదా వేస్తున్నారు. దీంతో తాపీ మేస్త్రిలు బాగుంది అభిమాన కార్మికులను పనులకు పిలిచేవారు లేక వారంతా నిత్యం రోడ్లపై ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు పనుల కోసం ఎదురు చూస్తున్నారు.

పనుల కోసం మెయిన్ రోడ్లపై పడిగాపులు పడుతున్న భవన నిర్మాణ కార్మికులు

అసంపూర్తిగా ఉన జగనన్న కాలనీలో నిర్మాణాలు

ఉచిత ఇసుక విధానం అమలు చేసి పనులు కల్పించాలి

ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక విధానం వెంటనే అమలు చేసి భావన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని ద్రాక్షారామం చెందిన పలువురు తాపీ మేస్త్రీలు ప్రజాశక్తి దినపత్రికకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచిత తీసుకో విధానం ప్రకటించినప్పటికీ బయట అధిక రేట్లకు ఇసుక అమ్మడం వల్ల పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు యజమానులు ముందుకు రావడం లేదని మేస్త్రీలు రామకష్ణ త్రిమూర్తులు తెలిపారు. పేరుకే ఉచితం అని ట్రావలింగ్ ఛార్జీలు, లోడింగ్ ఛార్జీలు అన్నీ కలిసి గంపెడుతున్నాయని వీటికి ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి అమలు చేయాలని లేకుంటే తాము తమ కుటుంబాలు పస్తులతో ఉండాల్సి వస్తుందని వెంటనే ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని తాపీ మేస్త్రీలు భవన నిర్మాణ కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మూతపడిన ర్యాంపులతో మరిన్ని ఇక్కట్లు

రామచంద్రపురం నియోజకవర్గంలో గల కోటిపల్లి లోను, మసకపల్లిలోనూ అదేవిధంగా పెదలంక వద్ద ఇసుక ర్యాంపులు ఉండేవి. గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక రాంపుల వల్ల ప్రమాదం ఉందని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతాల్లోని తీసుకురాంపులను మూసివేయడంతో ఇసుక తీసుకురావడానికి రావులపాలెం కోరుమిల్లి రాంపల్లి ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది ఇవి నియోజకవర్గానికి దూరంగా ఉండటంతో ఇసుక తరలించేందుకు మరింత ఆర్థిక భారం వినియోగదారులపై పడుతుంది. ఇక జూన్ నుండి గోదావరి నదికి వరదలు రావడంతో మొత్తం గోదావరిలో ఇసుకను తీసే ప్రక్రియ నిలిచిపోయింది . దీనివల్ల ఇసుక ధర మరింత ప్రియమైంది.

జగనన్న కాలనీల్లోనూ నిలిచిన పనులు

ఇసుక సక్రమంగా సరఫరా కాకపోవడంతో జగనన్న కాలనీలోనూ గృహ నిర్మాణాలు నిలిచిపోయాయి. దీనికి తోడు కొత్త ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లిస్తుందో లేదోనని కాలనీల్లోని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇసుక సరఫరా లేకపోవడంతో కాలనీలో పనులు కూడా ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. ఒకపక్క పనులు నిలిచిపోగా మరోపక్క భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు. ప్రభుత్వం వెంటనే కాలనీలకు ఇసుక తరపున పెంచాలని ఉచిత ఇసుక విధానం పరిమితులు ఆంక్షలు తెలియజేయాలని తక్కువ ధరకు ఇసుక లభ్యమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా కాలనీల వాసులు, భవన నిర్మాణం కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

14 నుంచి పల్లె పండుగ

ప్రజాశక్తి - అమలాపురం

ఉపాధి హామీ చట్టం (నరేగా) మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు పల్లె పండగ పేరిట పంచాయతీ వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనుల నిర్వహణకు సంబంధించి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన వెల్లడిం చారు. మంగళవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖల మంత్రి కె.పవన్ కళ్యాణ్, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌లు అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు, నరేగా అధికారులతో పల్లె పండుగ పంచా యతీ వారోత్సవాల నిర్వహణ పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆగస్టు 23వ తేదీ జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించి తీర్మానిం చిన పనులకు సంబంధించి మెటీరియల్ గ్రాంట్ ద్వారా పనులకు పరిపాలన, సాంకేతిక ఆమోదాలు తెలుపుతూ వెబ్సైట్లో అప్లోడ్ చేసిన పనులను ఈ వారం రోజులు పాటు గ్రౌండింగ్ చేయాలని అధికారులకు ఇంజనీర్లకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మెటీరి యల్ కాంపోనెంట్ కింద రూ.50.21 కోట్లు మం జూరు కాగా, వీటితో 953 పనుల కుగాను రూ.52. 03 కోట్ల మేర పరిపాలన సాంకేతిక అనుమతుల కొరకు ప్రతిపాదించామన్నారు. ఈ వారం రోజుల్లో నిర్దేశిత పనులను సంబంధిత ప్రజా ప్రతినిధులు భాగ స్వామ్యంతో ప్రారంభించి సంక్రాంతికి పూర్తి చేస్తూ ప్రజలకు అందుబా టులో తేవాలన్నదే ప్రభు త్వ ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమం లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ ఎస్.మధుసూదన్, డిపిఒ శాంతి లక్ష్మి ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్ఎన్‌వి. కష్ణారెడ్డి పంచాయతీ రాజ్ ఎస్ఇ పి.రామకృష్ణారెడ్డి, నరేగా ఎపిడిలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

మామిడికుదురు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఈనెల 14 నుంచి 20 వరకు అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న పల్లె పండగను విజయవంతం చేయాలని ఎంపిడిఒ కుసుమ వెంకటేశ్వరరావు అధికారు లకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ సిఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఉపాధి హామీ ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఉపాధి హామీ చట్టంలోఓ చేపట్టనున్న సిసి రోడ్లు ఇతర అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలన్నారు.

ధరల నియంత్రణకు సహకరించాలి : జెసి

ప్రజాశక్తి - అమలాపురం

నిత్యావసర సరుకుల ధరల నియంత్రణపై హోల్‌సేల్ డీలర్లు ప్రభుత్వానికి సహకరించి తగ్గింపు రేట్లకే విక్రయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి కోరారు. మంగళవారం ధరల నియంత్రణ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యవసరాల ధరలు నేటి మార్కెట్లో ఎక్కువగా ఉన్నందున పౌర సరఫరాల శాఖ అధికారులు ధరల నియంత్రణపై ప్రత్యేక దష్టి సారించారని వాటికి అనుగుణంగా స్థానికంగా ఉన్న హెూల్సేల్ డీలర్లు ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని వారికి వచ్చే లాభాలను కొద్ది మేర తగ్గించుకుని కొద్దిరోజుల పాటు ప్రజా శ్రేయస్సు కొరకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. వినియోగదారులకు మార్కెట్లో ఎక్కువ ధరలకు వ్యాపారస్తులు అమ్ముతుంటే కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 2532 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఎస్ఒ ఉదయభాస్కర్, మార్కెటింగ్ శాఖ ఎడి కె.విశాలాక్షి, పౌరసరఫరాల అధికారులు, హోల్‌సేల్ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు, ఎస్టేట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ బండారు

అధికారులతో ఎంఎల్ఎ బండారు సమీక్ష

ప్రజాశక్తి-రావులపాలెం

మండల కేంద్రం టిడిపి క్యాంపు కార్యాలయంలో కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వారం నియోజకవర్గం రోడ్లు భవనాల శాఖ, తాగునీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో యువనేత బండారు సంజీవ్, నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో వెంకటేశ్వర విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఇటీవల విడుదలైన డిగ్రీ 2వ సెమిస్టర్ ఫలితాల్లో అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారని కళాశాల ప్రిన్సిపాల్ కె. మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్ నరసింహారావు, వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్, ఎండీ కే శ్రావణ దిలీప్, వై వరప్రసాద్, సూర్య కుమారి, రత్నవాని తదితరులు అభినందించారు.

కార్టూ'నిజం'

ప్రణాళికల రూపకల్పనతో గ్రామాభివృద్ధి

ప్రజాశక్తి - ఆలమూరు

నిర్దిష్టమైన ప్రణాళికల రూపకల్పన చేయడం ద్వారానే గ్రామ పంచాయతీల పురోభివృద్ధి తప్పక సాధ్యమవుతుందని ఎంపిడిఒ కె.జాన్‌లింకన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు, ఉపసర్పంచులకు రెండు రోజుల మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించి మంగళవారం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీల నిర్వహణలో ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, కార్యదర్శులు పరస్పర అవగాహనతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధి లైట్ల నిర్వహణ తదితర అంశాలపై మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా పంచాయతీల్లో తప్పనిసరిగా కొన్ని అంశాలపై దృష్టి పెట్టి పని చేయాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు. పంచాయతీ వ్యవస్థలో ప్రజా ప్రతినిధులు కార్యదర్శులు చేయాల్సిన విధులు, బాధ్యతలు, పరిపాలన, అధికారాలు వంటివి తప్పకుండా తెలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు ఎఒ మెహర్ ప్రకాష్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, డిపిఆర్సి కో- ఆర్డినేటర్లు, కార్యదర్శులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపిడిఒ జాన్ లింకన్

ముమ్మిడివరం ఎంపిడిఒగా వెంకటాచార్యులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారిగా తోట వెంకటాచార్యులు మంగళవారం భాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన జె. రాంబాబు కాజులురు ఎంపిడిఒగా వెళ్ళారు. అయినవిల్లి ఎంపిడిఒగా పని చేస్తున్న వెంకటాచార్యులు ముమ్మిడివరం బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒ వెంకటాచార్యులు ఎంపిపి కోలా గంగా భవాని, బాబ్జీ లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపిడిఒకు ఇఒపిఆర్‌డిమరియు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



తోట వెంకటాచార్యులు

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం అమలాపురం రూరల్ ఈదరపల్లి గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ఎంఎల్ఎ ఆనందరావు మాట్లాడుతూ స్థానికంగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజాదర్బార్ లో వినతులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఆనందరావు

అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు

గ్రామాల్లో అభివృద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మంగళవారం నల్లమిల్లి లో ప్రభుత్వ నిధులతో నిర్మించే సిసి రోడ్లు నిర్మాణ పనులకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, సర్పంచ్ గోకరకొండ వాసు లతో కలిసి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు లింగోలు పండు, కూటమి నాయకులు, పాలమూరు ధర్మపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి- కాట్రేనికోన

గ్రామాల్లో జాతర్లను పురస్కరించుకొని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన చర్యలు తప్పవని ఎస్ఐ అవినాష్ హెచ్చరించారు. దసరా పండుగను పురస్కరించుకొని తీర ప్రాంత మత్స్యకార గ్రామాలో జాతరలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, అశ్లీల నత్యాలు నిర్వహించరాదని గ్రామస్తులకు మంగళవారం అవగాహన కల్పించారు.

స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ డిసి

వాడపల్లిలో అన్నదానానికి రూ.2 లక్షల విరాళం

ప్రజాశక్తి ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు దాత విరాళం అందజేశారు. అన్నదానానికి మంగళవారం భీమవరానికి చెందిన వేండ్రా రమేష్ కుమార్ రూ.2,02,232 విరాళాన్ని ఆలయ డిసి నల్ల చక్రధరావుకు అందజేశారు. దాతకు ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు .

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రముఖులు

పౌర సమాజం మనుగడకు ప్రజాస్వామ్యం దోహదం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పౌర సమాజం మనుగడకు ప్రజాస్వామ్య దోహదం చేస్తుందని ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల కో- ఆర్డినేటర్ కరుణారావు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ బెంగుళూరు వారి సహకారంతో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ముమ్మిడివరం, బాలిక ఆర్గనైజేషన్ అయినవిల్లి మరియు కార్మిలేట్ సిస్టర్స్ ఆఫ్ థెరిసా ఆర్గనైజేషన్ అమలాపురం ల సంయుక్త ఆధ్వర్యంలో రెండవ రోజు మంగళ వారం "రాజ్యాంగం దాని తీరు తెన్నులు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం టి నాగరాజా రావు అధ్యక్షతన జరిగి ముఖ్య అతిథిగా పాల్గొన్న కరుణా రావు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్ని రాజ్యాంగ పీఠిక లోని ప్రధాన అంశాలపై యువతకు చేరే విధంగా స్వచ్ఛంద సంస్థలు కృషి చేయడానికి ముందుకురావడం హర్షణీయం అన్నారు. మరో అతిథి ఐసిడిఎస్ సిడిపిఒ వి.విమల మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల,ప్రతి ఒక్కరూ విధేయత కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.అబ్బులు, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కె వెంకటేశ్వరరావు, బాలిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఎమ్ శ్రీనివాసరావు, ఎం.ఆశీర్వాదం, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిఎ

ఈ-పంట నమోదుతో బహుళ ప్రయోజనాలు

ప్రజాశక్తి- అంబాజీపేట

రైతులు ఈ పంట నమోదుతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని పి.గన్నవరం ఎడిఎ ఎస్‌జెవి.రామ్మోహనరావు అన్నారు. చిరతపూడిలో సర్పంచ్ కోట బేబీ రాణి అధ్యక్షతన మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో ఆర్‌బికెల్లో పంట నమోదు జాబితా ప్రదర్శిస్తారన్నారు. పాత కొబ్బరి చెట్లు తొలగించి, పాతస్తానే కొత్త వాటిని నాటుకోవడానికి మరియు కొబ్బరి అటకలు నిర్మించుకోవడానికి ఉద్యాన శాఖ ఎఇఒ డి.వెంకటేశ్వరరావు రాయితీలను వివరించారు. మకార్యక్రమంలో వైస్ ఎంపిపి నేతలనాగరాజు, వ్యవసాయ అధికారి సిహెచ్‌డి విజయకుమార్, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

నాయకులకు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పలువురు నాయకులను మంగళవారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు మంగళవారం పరామర్శించారు. మండల టిడిపి నాయకులు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఇటీవల అస్వస్థకు గురయ్యారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని వారి గృహంలోను నరసింహారావు ను ఎంఎల్ఎ బండారు సత్యానారాయణరావు పరామర్శించారు. అలాగే రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తుపాకుల సాయికృష్ణను ఎంఎల్ఎ బండారు పరామర్శించారు.

సివిల్ సప్లయిస్ ఛైర్మన్ సుధీర్‌కు అభినందన

ప్రజాశక్తి- ఆలమూరు

రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న తోట సుధీర్‌కు రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ వైట్ల కనకదుర్గారావు అభినందనలు తెలియజేశారు. సివిల్ సప్లయి ఛైర్మన్‌గా ఈ నెల 7న విజయవాడలో బాధ్యతలు స్వీకరించిన సుధీర్ ప్రమాణ స్వీకారోత్స వానికి దుర్గారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదీర్‌ను ఆయన అభినందించి సత్కరించారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాద పూర్వకంగా కనకదుర్గారావు కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో దుర్గారావు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విధానాల్లో తీసుకొచ్చిన మార్పులతో రైతులకు రైస్ మిల్లర్స్‌కు మేలు చేకూరుతుందన్నారు. ఈ మేరకు మంత్రి మనోహర్‌కు, చైర్మన్ తోట సుధీర్ కు కతజ్ఞతలు తెలిపినట్లు ఆయన అన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దుర్గారావు

క్రీడా పోటీలకు సివి.రామన్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం

నంద్యాల జిల్లా చెంగల్ మర్రి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు సర్ సివి.రామన్ పాఠశాలకు చెందిన రవణం హరి రాజా, బిళ్ళ చరణ్ సత్యసాయి,అడబాల దేవి వెంకట్ ,దంగేటి హర్షవర్ధన్ ఎంపికయ్యారు . వీరు ఈ నెల 9,10 తేదీల్లో జరగబోయే హ్యాండ్ బాల్ కాంపిటీషన్లో పాల్గొంటారు. విద్యార్థులను రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యేలా శిక్షణ ఇచ్చిన పిఇటిలను, ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాసరావు , వైస్ ప్రిన్సిపల్ కె.పెద్దిరాజు , ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

ఉప్పూడి వద్ద రహదారిపై నిలిచిన ట్రాఫిక్

స్తంభించిన ట్రాఫిక్‌తో ప్రయాణికుల అవస్థ

ప్రజాశక్తి - కాట్రేనికోన

ఉప్పూడి వద్ద ఆర్అండ్‌బి రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించి పోవడంతో మంగళవారం ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. చమురు సహజవాయువు అన్వేషణలో భాగంగా ఒఎన్‌జిసి సంస్థ ఉప్పూడిలో డ్రిల్లింగ్ నిర్వహి స్తోంది. ఇందుకు అవసరమైన సామగ్రిని భారీ కంటైనర్ల ద్వారా తరలిస్తు న్నారు. దీంతో అనాతవరం పల్లంకూరు ఆర్అండ్‌బి రహ దారి పై ఉప్పూడి దగ్గర ఇతర వాహన దారులు అవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల విద్యుత్ తీగలు తెగి పడుతున్నాయి.

పని దినాలు కల్పించాలని గ్రామసభలో తీర్మానం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడిలంక పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ చట్టంలో కూలీలకు 8,976 పని దినాలు కల్పించాలని గ్రామ సభ తీర్మానించింది. పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం సర్పంచి తెల్లగా రెడ్డి సూర్య ప్రకాష్ అధ్యక్షతన ఉపాధ్యాయ గ్రామసభ జరిగింది. కార్యక్రమంలో ఎంపి టిసి సభ్యురాలు చెరుకూరి పార్వతి వార్డు సభ్యులు, 'ఉపాధి' ఉద్యోగులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆటోబోల్తా.. డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు రూరల్

మండలంలోని చొల్లంగి ఎన్ఎస్ఎన్ రెడ్డి గోడౌన్స్ ప్రాంతంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ర్యాలి సత్తిరాజు(42) మృతి చెందాడు. కోరంగి ఎస్ఐ పి.సత్యన్నారాయణ వివరాల మేరకు..అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామానికి చెందిన ర్యాలి సత్తిరాజు కొబ్బరికాయల లోడుతో కాకినాడ వెళుతుండగా ఆటో అదుపుతప్పి ప్రక్కనే ఉన్న ఉటబోదెలో బోల్తా పడింది. ఆటోక్రింద చిక్కుకుపోయిన సత్తిరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. యంత్రాల సహాయంతో ఆటోను, మృతదేహాన్ని వెలికితీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

లారీ ఢీ కొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ చంటి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండల కేంద్రం శివాలయం వీధికి చెందిన పెన్మెత్స శివరామరాజు (60) స్థానిక సెంటర్‌లో టీ తాగి నడుచుకుంటూ తను పనిచేస్తున్న లక్కీ దాబాకు వస్తున్నాడు. ఈ సమయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా తణుకు వైపు నుంచి ప్లాస్టిక్ లోడుతో రాజమహేంద్రవరం వైపు వెళుతున్న కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని మేనల్లుడు ములగపాటి అయ్యప్పరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని లొల్ల గ్రామ శివారు మంగళవారం పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 3,700 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ బి.శ్రీనివాస్ తెలిపారు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - రాజానగరం

తాళాలు వేసిన ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులును రాజానగరం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సిఐ ప్రసన్నవీరయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 21న కొంతమూరుకు చెందిన బచ్చుల గంగ ఇంటికి తాళం వేసుకుని కాకినాడ జిల్లాలోని శంఖవరంలో బంధువుల ఇంటికి వెళ్లింది. 24న ఇళ్ల తలుపులు తెరిచి ఉన్నాయని స్థానికులు ఫోన్‌లో ఆమెకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఆమె ఇంటికి వచ్చింది. బీరువాలో నగలు, నగదు చోరీకి గురైనట్టు గుర్తించి పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు దర్యాప్తు చేయగా వెంకటనగరం గ్రామానికి చెందిన బండి ధర్మరాజు, వానపల్లి గౌరీశంకర్‌లను నిందితులుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి విచారించగా నిజం ఒప్పుకున్నారు. గోకవరం, కోరుకొండ, బొమ్మూరు పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులను అంగీకరించారు. వీరి నుంచి ఒక కారు, రెండు మోటారు సైకిళ్లు, బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరగా ఛేధించినందుకు ఎస్పి నరసింహ కిషోర్ సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్ సిబ్బందిని అభినందించారు. నిందితులను కోర్టుకు తరలించామన్నారు.

ఆర్‌డిఒకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జివి.రావు

ఆర్‌డిఒను మర్యాదపూర్వకంగా కలిసిన జివి.రావు

ప్రజాశక్తి-రామచంద్రపురం

నూతన ఆర్‌డిఒగా భాద్యతలు స్వీకరించిన ఖాతీబ్ కౌసర్ బానోను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్‌డిఒకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రావుమాట్లాడుతూ నూతన ఆర్‌డిఒ ఖాతీబ్ కౌసర్ బానో ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ మరింత పురోభివృద్ధిసాధించాలని ఆకాంక్షించారు. తమ విద్యాసంస్థలలో అత్యధిక శాతం బాలికలుచదువుతున్నారని, ఆర్డీఓ ఒకసారి తమ సంస్థకి విచ్చేసి విద్యార్థినిలలో మహిళా సాధికారత పట్ల స్ఫూర్తి నింపాలని కోరారు.

స్కానింగ్ సెంటర్లపై నిఘా

ప్రజాశక్తి-అమలాపురం

గర్భస్థ పిండ ఆరోగ్యం పరిశీలనకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణను, వెల్లడి, లింగ ఎంపిక నిషేదం పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ మహేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. స్కానింగ్ ఫారమ్ ఎఫ్ వివరాలను నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. డెకాయ్ ఆపరేషన్లను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. స్కానింగ్ కేంద్రలపై నిరంతర నిఘా అవసర మన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎంహెచ్ఒ దుర్గారావు దొర, అదనపు డిఎంహెచ్ఒ సిహెచ్‌వి.భరత లక్ష్మి, డిఐ ఒ.సత్యనారాయణ, డిఐపిఆర్ఒ కె. లక్ష్మీనారాయణ, అడిషనల్ ఎస్పి ప్రసాద్, డాక్టర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కొనేవారే కరువు..!

- నష్టాల్లో చిరువ్యాపారులు

కొనుగోలుదారులు రాక ఖాళీగా ఉన్న చిరువ్యాపారి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

దసరా పండుగకు నిత్యవసర వస్తువులు కూర గాయ ధరలు పెరిగిపోవడంతో సామాన్యులు కొనలేకపోతున్నారు. గత కొన్ని నెలల నుంచి కూరగాయలు ధరలు రోజురోజుకీ పైపైకి పోతున్నాయి. అయినా అదే వ్యాపారంపై ఆధారపడ్డా చిరువ్యాపారులు కూరగాయలను తెచ్చి అమ్మకానికి ఉంచుతున్నారు. అయితే మార్కెట్లో ధరలు పెరిగినా చిరువ్యాపారులు కూరగాయలను కొనుగోలు చేసి వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నారు. తెచ్చిన కూరగాయలను కొనుగోలు చేసే వారి సంఖ్య తగ్గిపోతుంది. పెరుగుతున్న ధరలకు కొనుగోలు చేయలేక వినియోగదారులు వాటి ఊసే ఎత్తడం లేదు. దీంతో మార్కెట్‌లో పెరిగిన ధరలకు గొనుగోలు తెచ్చిన చిరువ్యాపారులు అవి అమ్మకం కాక నష్టాలపాలౌతున్నారు. రోజు రోజుకి ధరలు తగ్గుతాయని ఆశతో ఎదురుచూస్తున్న ప్రజలకు నిరాశే కలుగుతుంది. కొన్ని మార్కెట్లలో కూరగాయ ధరలు తగ్గుతున్నప్పటికీ దళారులు ఎక్కువ రేటు పెంచి అమ్మడంతో తాము నష్టపోతున్నామని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసర వస్తువులు, కూరగాయాల ధరలు తగ్గిస్తామని ప్రభుత్వ పెద్దలు చేస్తున్న ప్రకటనలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిన్నరాజప్ప

గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా ఐక్యంగా కృషి చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేసేందుకు నిధులు కేటాయిస్తానన్నారు. పెద్దాపురం, సామర్లకోట మండలాలు, మున్సిపల్ పట్టణాల అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మాట్లాడుతూ తమ తమ గ్రామాల్లో నిలిచిపోయిన పలు పనులకు సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ తక్షణమే నిలిచిపోయిన పనులు చేపట్టేందుకు నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ జి.ఉష, పులిమేరు పిహెచ్‌సి డాక్టర్ శ్రావణి ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ శ్రీలలిత, తహశీల్దార్ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి మిర్యాల రాజా తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం - వాలు తిమ్మాపురం రహదారిలో నిర్మించిన టిడ్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని సిపిఎం శాఖా మహాసభ డిమాండ్ చేసింది. మంగళవారం పెద్దాపురం శాఖా మహాసభ స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో గడిగట్ల సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో పలు ప్రజా సమస్యలపై చర్చించి, ఆయా సమస్యలను పరిష్కరించాలని తీర్మానించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు మాట్లాడుతూ స్థానిక జగనన్న కాలనీలలో పట్టాలు పొందిన లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నూతన కార్యదర్శిగా దారపురెడ్డి క్రాంతికుమార్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సీనియర్ సిపిఎం నాయకులు దారపు రెడ్డి సత్యనారాయణ, సిరపరపు మరిడియ్య, మహాపాతిన రాంబాబు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కూనిరెడ్డి అరుణ పాల్గొన్నారు.

నీటి వినియోగదారుల సంఘాల పునరుద్ధరణకు చర్యలు

జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

పూర్వపు నీటి వినియోగదారుల సంఘాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జలవనరుల శాఖ ఉన్నతాధికారులు అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈనెల 16 నుండి నవంబర్ 24 వరకు 40 రోజులు కాల వ్యవధిలో నీటి వినియోగదారుల సంఘాలు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు, జల వనరుల శాఖ ఇంజనీర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ విధి విధానాలపై మార్గదర్శకాలను నిబంధనలను త్వరలో అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటిస్తారన్నారు. ప్రాదేశిక నియోజకవర్గం వారీగా కౌలు రైతులను లేదా ఒరిజినల్ రైతులను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సెంట్రల్ డెల్టాలో 9 డిస్ట్రిబ్యూటరీ, 56 నీటి వినియోగ సంఘాలు ఉన్నాయన్నారు. తూర్పు డెల్టాలో ఎనిమిది డిస్ట్రిబ్యూటరీ, 32 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జల వరుల శాఖ ఇంజినీర్లు బి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల ఆదాయ వివరాలు వెల్లడించాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

పత్తి దత్తుడు, జనసేన నేత

చెరువుల ఆదాయ వివరాలు అధికారులు గ్రామసభలో వెల్లడించాలని జనసేన సీనియర్ నాయకులు పత్తి దత్తుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మాచవరం గ్రామపంచాయతీ పరిధిలో 13 చెరువులు ఉండగా కార్యదర్శి జిజివికె.కుమార్ ఐదు చెరువులకి సంబంధించి ఆదాయమే చూపించారని మిగిలిన చెరువుల ఆదాయం ఏమైందని ఈనెల 3న జరిగిన గ్రామసభలో జనసేన సీనియర్ నాయకులు పత్తి దత్తుడు పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా.. కబ్జాకు గురయ్యాయని సమాధానం తెలిపారని దత్తుడు అన్నారు. ఆ గ్రామసభలో అధికారులు ఎవరూ రాకపోవడంతో గ్రామసభ జరగక వాయిదా పడింది. ఈనెల 9న బుధవారం నిర్వహించనున్న గ్రామ సభలో బదిలీపై వెళ్లిన కార్యదర్శి మిగిలిన చెరువులు వివరాలు, ఆదాయం వివరాలు గ్రామ సభలో బహిరంగ పరచాలని కోరినట్లు దత్తుడు తెలిపారు.

ఐదుగురు కార్యదర్శుల బదిలీ

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు మండల పరిధిలో ఐదుగురు కార్యదర్శిలు బదిలీ అయ్యారని ఎంపిడిఒ కుసుమ వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు వారి స్థానంలో పెదపట్నం కార్యదర్శిగా జి.కిరణ్ ప్రకాష్, గోగనమఠం కార్యదర్శిగా జిఎస్.గోపాలరావు, పాశర్లపూడి కార్యదర్శిగా జి.వాసు, అప్పనపల్లి కార్యదర్శి గా వి.వెంకటరమణ, మొగలికుదురు కార్యదర్శిగా జిజివిఆర్.కుమార్ బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించారన్నారు.

కాట్రేనికోన కార్యదర్శిగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

కాట్రేనికోన: పంచాయతీ కార్యదర్శిగా జెవివిసత్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ముమ్మిడివరం మండలం అనాత వరం పంచాయతీ నుంచి కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈయన గతంలో ఇదే పంచాయతీ కార్యదర్శి గా పనిచేశారు. మండలంలో వివిధ పంచాయతీల్లో కార్యదర్శిగా చేసిన అనుభవం కూడా ఉంది. ప్రజా ప్రతినిధుల సహకారంతో పంచాయతీలో సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులను సత్కరించిన ఎంఎల్ఎ వేగుళ్ల

ఎంఎల్‌ఎను కలిసిన ఆర్యవైశ్య సంఘ కార్యవర్గం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండపేట టిడిపి కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులందరినీ ఎంఎల్ఎ వేగుళ్ల దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్యుల అభివద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కాళ్ళకూరి గొళ్ళబాబు, ప్రెసిడెంట్ సంకా శ్రీనివాస రంగా, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ బోనగిరి సుబ్బారావు, కమిటీ మెంబర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారున.

సుందరపల్లిలో మన గ్రామం- మన సుభాష్

రామచంద్రపురం: సుందరపల్లి గ్రామంలో మంగళవారం మన గ్రామం మన సుభాష్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాస్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఆయన కె.గంగవరం మండలం లోని సుందర పల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

'పొలం పిలుస్తోంది'తో లాభసాటిగా వ్యవసాయం

ప్రజాశక్తి-కాట్రేనికోన

ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కాట్రేనికోన గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ మరియు ఇతర అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అనేకమంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆత్మ పీడీ జ్యోతిర్మయి మాట్లాడుతూ పలు విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో ఈ సమయంలో వచ్చే సుడిదోమ, బ్యాక్టీరియా, ఎండు తెగులు గురించి రైతులకు వారు సూచనలు చేశారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 50శాతం రాయితీపై పాడి రైతులకు దాణా ఇస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని రైతులకు తెలిపారు. వ్యవసాయ శాఖ,ఇతర అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఎడిఎ రాజశేఖర్, మత్స్యశాఖ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ శాఖ తదితర శాఖలకు చెందిన సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలి ఉన్న దూనబోయిన ప్రభాకరరావు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఉప్పలగుప్తం మండలం చినగాడవిల్లిలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రభాకరరావు తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. అగ్ని ప్రమాదంలో. ఆస్తి నష్టం సుమారు రూ.6 లక్షల ఉంటుందని అంచనా. బాధిత కుటుంబాన్ని ఎంఎల్ఎ ఆనందరావు పరామర్శించి తక్షణ సాయం కింద బియ్యం అందజేశారు. అలాగే టిడిపి నాయకుడు డాక్టర్ గుత్తుల శ్రీను రూ.5 వేలు వ్యక్తిగత సాయంగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు నిమ్మకాయల రాము అమలాపురం నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, కన్నీడి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

గంజాయిపై ప్రత్యేక నిఘా: ఎస్‌పి

ప్రజాశక్తి - పిఠాపురం

గంజాయి అక్రమ తరలింపు, అమ్మకాలు, వాడకంపై ప్రత్యేక నిఘా పెట్టినట్టు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌ను సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రౌడీ షీటర్లు, సంఘ విద్రోహ శక్తులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణ ఎస్ఐ మణికుమార్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించారని ట్రాఫిక్, శాంతి భద్రతల పరిరక్షణకై పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. గంజాయిపై కాకినాడ పట్టణం, పిఠాపురంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ నిరంతరం నిఘా పెట్టినట్లు చెప్పారు.ఈ పర్యటనలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మణికుమార్ పాల్గొన్నారు.

అత్యాచార నిందితునిపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - పిఠాపురం

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందుతునిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎంఎల్ఎ వర్మ అన్నారు. మంగళవారం బాధితురాలి కుటుంబ సభ్యులను వారు వేర్వేరుగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మైనర్ బాలికపై అత్యాచారం జరగడం చాలా దారుణమన్నారు. అత్యాచారానికి పాల్పడిన, సహకరించిన నిందుతులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. అత్యాచార సంఘటనకు కారణమైన టిడిపికి చెందిన డి.లక్ష్మయ్యను పార్టీ నుంచి సస్పెండ్ చేశామని అన్నారు. బాధితురాలికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయాన్ని అందిస్తామని అన్నారు. ఈ విషయాన్ని సిఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాధితురాలి కుటుంబాన్ని ఆదుకుంటాం

బాధితురాలి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ అన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దుర్ఘటనను డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. బాధితురాలికి కుటుంబానికి జనసేన అండగా ఉంటుందన్నారు. ఈ పర్యటనలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

బాణసంచా తయారీ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - కరప

భాణాసంచా కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిఐ, తహశీల్దార్, ఎస్ఐ

మండలంలోని పలు బాణాచంచా తయారీ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. మంగళవారం మండలంలోని వేళంగి, నడకుదురు గ్రామాల్లో ఉన్న త్రిమూర్తులు, నానాజీ, ధనలక్ష్మి బాణాసంచా తయారీ కేంద్రాలను కాకినాడ రూరల్ సిఐ చైతన్యకృష్ణ, తహశీల్దార్ నందిపాటి సత్యనారాయణ, ఎస్ఐ సునీత తనిఖీలు నిర్వహించారు..ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ మందు గుండు సామాగ్రి తయారీ కేంద్రాల్లోని నైపుణ్యత కలిగిన వారితోనే చేయించాలని అన్నారు. తయారు చేసిన వస్తువులు దూరంగా నిర్దేశించిన ప్రదేశాల్లోనే సురక్షితంగా బద్ధపరచాలని సూచించారు. 15 కేజీలు మించి మందు గుడ్డు సామాగ్రి తయారీ కేంద్రంలో ఉండకూడదని, తయారీ చేసే ప్రదేశాల్లో అగ్గిపెట్టెలు, టైర్లు, పొగ తాగటం, సెల్ ఫోన్‌కి రీఛార్జ్‌లు పెట్టడం వంటివి చేయరాదన్నారు. పని ప్రదేశాల్లో ఇసుక, నీళ్ళ, మంటలు ఆర్పేందుకు పరికరాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా బాణాసంచా తయారీ చేసేవారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

శ్రీ ప్రకాష్ సినర్జీ విద్యార్థికి కాంస్య పతకం

ప్రజాశక్తి - పెద్దాపురం

హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించిన సిబిఎస్ఇ జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పెద్దాపురం శ్రీప్రకాష్ సినర్జీ విద్యార్థులు కాంస్య పతకాన్ని సాధించారు. మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్ డైరెక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో 11వ తరగతి విద్యార్థిని చిట్టూరి సాయిశ్రుతి అండర్ -17 విభాగంలో మిక్సిడ్ డబుల్స్ పోటీలో కాంస్య పతకాన్ని సాధించిందన్నారు. 10వ తరగతి విద్యార్థిని ఎం.శాంతి జ్యోతి, 9వ తరగతి విద్యార్థినీ ముపర్ణదాస్ అండర్ -17 గరల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారన్నారు. క్రీడాకారులను శ్రీప్రకాష్ విద్యాసంస్థల అధినేత సిహెచ్‌వికె.నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. .

CHANGE OF NAME

I, JUTTIKA SURI BABU, S/o. VENKATA RAO, D.No. 4-80, Patemmapeta, Chagallu Mandalam, E.G.District, A.P. I have changed my name from **JUTTIGA SURI BABU** (Old Name) to **JUTTIKA SURI BABU** (New Name). Hence forth Iam being called **JUTTIKA SURI BABU,** S/o. Venkata Rao, for all purpose.

పాస్‌పోర్టు పోయినది

గద్దే వీర గనిక, W/o. **పవన్‌కుమార్,** పంచాయితీ వెనుక వీధి, డోరు నెం. 2-192, మిర్తిపాడు గ్రామం, సీతానగరం మండలం, తూ॥గో॥జిల్లా అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయ అధికారులు ది. 07-06-2023న **Y5008413** నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసినారు. సదరు నా ఒరిజినల్ పాస్‌పోర్టు **ది. 25-09-2024న** నేను మిర్తిపాడు నా ఇంటి నుండి సీతానగరం రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిననూ కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. యిచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

గద్దే వీర గనిక
పంచాయితీ వెనుక వీధి, డోరు నెం. 2-192
మిర్తిపాడు గ్రామం, సీతానగరం మండలం
తూ॥గో॥జిల్లా, సెల్: 8106963777

ఒరిజినల్ దస్తావేజు పోయినది

యలమాటి వీర వెంకట సత్యనారాయణ, S/o. **చిన్న బాపన్న,** డోర్ నెం. 2-13/1, 2వ వార్డు, దుద్దుకూరు, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్నటువంటి నా యొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం. 918/1978** గల ఒరిజినల్ దస్తావేజు **ది. 05-10-2024వ** తేదీన నేను సంచిలో పెట్టుకొని నా మోటారు సైకిల్‌పై దేవరపల్లి తహశీల్దారు ఆఫీసు పని నిమిత్తం దేవరపల్లి మెయిన్ సెంటరులో స్టేట్ బ్యాంకు ప్రక్కన జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు. తెలియపరచిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

యలమాటి వీర వెంకట సత్యనారాయణ
దుద్దుకూరు, దేవరపల్లి మండలం
సెల్: 99519 81083

In the Court of the Vth Addl. District Judge, Rajamahendravaram
M.V.O.P. 71/2023

Between:
Karri Veera Venkata Apparao ...*Petitioner*
AND
Guthula Venkateswara Rao and 2 Others ...*Respondents*

R-2: M.Sunil Kumar, S/o. Devendra Reddy, Hindu, aged 35 years, R/o. A Sector near Helipad Road, PO/PS, Naharlagum 791110, Owner of Orange Private Travel Bus hearing No: ARO 23645

NOTICE

పై నంబరు గల 2వ రెస్పాండెంట్ అయిన మీరు పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.00 గంటలకు దివి. 25-10-2024న** స్వయంగా గాని, అడ్వకేట్ గారితో గాని హాజరు అయి ఆక్షేపణలు తెలియజేసుకొనవలసిందిగా, లేనిపక్షమున మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

G.VENKATESH
Advocate for Petitioner
D.No.18-12-3,
Janmabhoomi Road
Place: Rajahmundry Krishna Nagar,
Dt:01-20-2024 Rajahmundry

IN THE COURT OF HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE: KAKINADA
O.S. NO. 196/2023

Between:
Mangisetti Naresh ...*Plaintiff*
AND
Kotipalli Appaji ...*Defendant*

To:
DEFENDANT:
Kotipalli Appaji, W/o. Malleswararao, R/o. D.No. 1.20, Pamarru (V), Gangavaram (M), Pin:533305, Dr.B.R.Ambedkar Konaseema Dist.,

Please take notice that the above suit filed by plaintiff against you stands posted to **05-11-2024** for your appearance in person or through your counsel at 10.30 a.m. before the above Hon'ble Court. Failing which the matter shall be decided by the Hon'ble Court in your absence as per law.

"BY ORDER OF THE HON'BLE COURT"
S.MURTUJA
G.V.SEKHAR
ADVOCATES, KAKINADA
CELL:9652538888

CHANGE OF NAME

I,Sridhar Gadigatla,S/o Govinda rajulu,D No.82-21-1/13, Flat No:114, DBVR Enclave, AVA Road, Rajahmundry -533106, A.P India. have changed my name from Sridhar Gadigetla (old name) to Sridhar Gadigatla (new name), henceforth I am being called SRIDHAR GADIGATLA S/o Govindarajulu for all purposes

IN THE COURT OF HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE: KAKINADA
G.O.P. No. 71/2024
(IN THE MATTER OF SALE OF MINOR'S PROPERTY BY GUARDIAN)

Between:
Buddala Venkatalakshmi
(Mother and Natural guardian of 1. Buddala Hemanth @ Hemanth Vijay and 2. Buddala Pawan Venkata Thanooj who are having undivided 2/3 shares in the petition schedule property) ...*Petitioner*
AND
Nil ...*Respondent*

In the above matter, Petitioner filed the petition seeking permission to alienate the minor's property i.e. 1.Buddala Hemanth @ Hemanth Vijay and 2.Buddala Pawan Thanooj who got 2/3rd shares in the below mentioned schedule property acquired after the death of their father Buddala Sattiraju. If anyone is having any objection, the same will be intimated to the above Hon'ble Court **at 10.30 am on 21-10-2024.** Failing which the matter shall be decided by the Hon'ble Court as per law.

SCHEDULE

Kakinada District erstwhile East Godavari District, Kakinada Pedapudi, Kakinada Sub-Registry, Pedapudi (M), Karakuduru Gram Panchayat Limits, Karakuduru (V), Zerayathi, Wet,

ITEM NO:1

Land in R.S.No.14-4A to an extent of Ac.0.35 cents towards northern side out of total extent of Ac.1.16 cents situated within the following boundaries:
EAST: Land belong to Buddala Veera Venkata Satyanarayana. **WEST:** Land belong to Buddala Chakrarao to some extent and Karedla Gangarao to some extent. **NORTH:** Land belong to Buddala Nageswararao. **SOUTH:** Land belong to Buddala Srinivas and Buddala Manikyalarao.

ITEM NO:2

Land in R.S.No.14-5 to an extent of Ac.0.35 cents towards southern side out of total extent of Ac.1.29 cents situated within the following boundaries:
EAST: Land belong to Buddala Sattibabu. **WEST:** Land belong to Buddala Sattiraju, S/o. Veeraswamy. **NORTH:** Land belong to Buddala Srinivas and Buddala Manikyalarao. **SOUTH:** Kammari Kaluva and thereafter Meka Ramakrishna.

Within the above boundaries, Land to an extent of Ac.0.70 cents along with all easement rights situated therein.

"BY ORDER OF THE HON'BLE COURT"
S.MURTUJA
ADVOCATE, KAKINADA
CELL:9652538888